విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 16, నవంబరు 2025

మొక్కుబడిగా పంచాయతీ సమావేశం

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ గ్రామపంచాయతీ సాధారణ సమావేశం సర్పంచ్ లలిత అధ్యక్షతన శనివారం మొక్కుబడిగా సాగింది. అజెండాలో పొందుపరిచిన ఆర్థిక బిల్లులను ఆమోదించి సమావేశాన్ని ముగించారు. రోడ్లు, డ్రైనేజీలతో పాటు పంచాయతీ స్థలాలు ఆక్రమణ, అక్రమ లేఅవుట్లు వార్డులలో విద్యుత్ దీపాలు వెలగకపోవడం లోపించిన పారిశుధ్యం పందులు, కుక్కలు, కోతులు వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులు తదితర ఎలాంటి సమస్యలపై వార్డు సభ్యులు ఎవరూ నోరువిప్పి సమస్యలను ప్రస్తావించలేదు.కార్యదర్శి గౌస్ సాహెబ్ మాట్లాడుతూ ఉరవకొండలో కూరగాయలు మార్కెట్‌ను గవి మఠం ఆలయ స్థలంలో ఏర్పాటు చేయను న్నట్లు తెలిపారు. గతం లో ఉన్న పంచాయతీ క్వార్టర్స్ స్థలంలో వాణిజ్య సముదా యంతో పాటు రైతు బజార్ కూడా అక్కడే ఏర్పాటు చేస్తామన్నారు

ఈ పంట నమోదు

విశాలాంధ్ర-విడపనకల్లు : చీకలగుర్కి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి హెచ్.పెన్నయ్య ఆధ్వర్యంలో సచివాల యంలో ఈ పంట నమోదు చేసిన రైతుల జాబితా ప్రదర్శన ఏర్పాటు చేయడమైనది. ఏమైనా అభ్యంతరాలు ఉంటే సంబంధిత రైతుసేవ కేంద్ర సిబ్బందికి తెలియజేయాలని కోరారు. ముఖ్యంగా కంది 17000 ఎకరాలు మిరప పది వేల ఎకరాలు వేరుశెనగ 13 ఎకరాలు మొదలైన పంటలను నమోదు చేశారు. వీఏఏ షేక్షావలి సచివాలయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

నిందితులకు రిమాండ్

విశాలాంధ్ర-పుట్లూరు : అక్టోబర్ 23 వ తారీఖున పుట్లూరు పోలీస్ స్టేషన్లో నమోదయిన ఎస్సీ ఎస్టీ కేసులో నిందితులకు గుత్తి కోర్టులో రిమాండ్ విధించినట్టు సీఐ సత్య బాబు తెలిపారు. ఎల్లనూరు మండలంలోని కూచువారిపల్లి గ్రామానికి చెందిన యంగన్న గారి జయకృష్ణ (28)పై మడ్డిపల్లి గ్రామ సమీపంలో దాడి చేసి, కులం పేరుతో దూషించిన ఘటనలో, డీఎస్పీ వెంకటేశ్వర్లు విచారణ అనంతరం నిందితులను అరెస్ట్ చేసి గుత్తి కోర్టులో హాజరుపరుచగా, కోర్టు రిమాండ్ విధించినట్టు తెలిపారు.

ఇద్దరు మట్కారాయుళ్ల అరెస్టు

విశాలాంధ్ర-గుత్తి: పట్టణం అమృత్ థియేటర్ వెనుక గల కాలనీలో శనివారం బహిరంగ ప్రదేశంలో మట్కా నిర్వహిస్తున్న విషయం ను తెలుసుకున్న స్థానిక సిఐ రామారావు వారి బృందం గుత్తి పట్టణానికి చెందిన నగదాని శివ (37), ముబారక్,(68) పట్టుకొని వారి వద్ద నుంచి రూ.62 వేల నగదు, మట్కా చీటీలను సీజ్ చేసి కేసు నమోదు చేశారు.

సామాజిక న్యాయం-ఆత్మగౌరవంకై 18న జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు

- జనగణనలో కులగణన చేపట్టాలి
- సీపీఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : సామాజిక న్యాయం, సమానత్వ సాధన, ఆత్మగౌరవం కోసం దేశవ్యాప్త నవంబర్ 18న ఆందోళనలు చేపట్టాలని సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా నియోజక వర్గం, మండల కేంద్రాల్లో సిపిఐ శ్రేణులు,ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఎన్‌డియే కూటమి కేంద్రంలో అధికారంలోకి వచ్చి 11 సవంత్సర కాలంలో దళిత,గిరిజన,మైనార్టీ వర్గాలపై దాడులు మితిమీరి పోయా యన్నారు. దేశంలో మతోన్మాద పాలన సాగుతోందని మండిపడ్డారు. ఆర్ఎస్ఎస్, సంఘ పరివార్ కనుసన్నల్లో భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన సాగిస్తున్నారన్నారు. ఇటీవల సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్‌పై సనాతనవాది దాడికి పాల్పడిన ఘటన ఒక మచ్చుతునక అన్నారు. రాష్ట్రంలో దాదాపు 143 వెనుకబడిన కులాలున్నా యన్నారు. గత స్థానిక సంస్థల్లో బీసీలకు కేటాయించిన స్థానాలు తగ్గించడం వలన వేల సంఖ్యలో స్థానిక సంస్థల్లో బీసీలు పదవులు కోల్పోయారన్నారు. జనగణనలో కులగణన చేపట్టి కులాల ప్రాతిపదికన స్థానిక సంస్థల్లో స్థానాలు కేటాయించాలని డిమాండు చేశారు.

కో ఆపరేటివ్ స్టోర్‌లో గందరగోళం

- సుమారు రూ.10 లక్షల నగదు స్వాహా చేసిన సిబ్బంది

విశాలాంధ్ర-గుంతకల్లు : స్థానిక రైల్వే డివిజన్ కార్యాలయం సమీపంలో రైల్వే సిబ్బంది కోసం ఏర్పాటుచేసిన కో ఆపరేటివ్ గ్యాస్ సిలిండర్ కంపెనీ కేంద్రంలో ఇద్దరు సిబ్బంది నిర్వాకంతో లక్షల మాయమైన విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. కొందరు సిబ్బంది తెలిపిన విశ్వాసనీయ సమాచారం మేరకు గత ఆరు నెలల క్రితం స్టోర్ ఇన్చార్జిగా చార్జి తీసుకున్న అధికారి ఆ కార్యాలయ అకౌంటెంట్ కుమ్మక్కై దాదాపు రూ.10 లక్షల వరకు కాజేసినట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఈ స్టోర్‌లో ప్రతి నెల 7 నుండి 8 లారీలు సిలిండర్లు వినియోగదారులకు పంపిణీ చేయబడుతుంది. రైల్వేకు ప్రతినెలా నాలుగు నుండి ఐదు లక్షల వరకు ఆదాయం లభిస్తుంది. సదరూ స్టోర్ ఖాతాలో ప్రతిరోజు 1,40,000 నుండి 1,70,000 వరకు జమ అయింది. జూన్ నుండి ఖాతాలో జమ చేయాల్సిన నగదు లో భారీ మార్పులు వచ్చినట్లు పలుపురు ఉద్యోగులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రతి నెల దాదాపు 23 లక్షల 50 వేలు నెలకు ఈ స్టోర్ ఖాతాలో జమ అయ్యేదని ఈ అధికారి విధులు చేపట్టిన నాటినండి కేవలం 21.5 లక్షలు మాత్రమే జమ చేయడం ద్వారా సదరు సిబ్బంది అనుమానాలను బలపరు స్తున్నాయి. జూన్ నుండి ఇప్పటివరకు 10 లక్షల వరకు అవకతవక్లుగా జరిగినట్టుగా స్పష్టం అవుతోంది. అవుట్ స్టాండ్ బ్యాలెన్స్ 30 లక్షలు ఉండాల్సింది. కానీ ఈ అధికారి విధులు చేపట్టిన తర్వాత 16 లక్షలు ఉండడం వీరి అనుమానాలకు మరింత గీటురాయిగా ఉంది .మరని విషయాలు పరిశీలిస్తే విధి నిర్వహణలో తప్పుతాగి రావడం, హాజరు కాకపోయినా జీతాలు తీసుకోవడం ఈ కార్యాలయంలో పరిపాటిగా మారింది. అంతేకాదు రైల్వే గ్రౌండ్ నందు ఏర్పాటు చేసిన క్రాకర్స్ స్టోర్లకు సేకరించిన లక్షల రూపాయల్లో కూడా ఈ ఉద్యోగి కా చేసినట్లు కూడా సమాచారం. ఇంత జరిగినా సంబంధిత అధికారులు కానీ, ఉన్నత అధికారులు కానీ పర్యవేక్షణ లేని కారణంగా ఈ పెద్ద మొత్తంలో అవినీతి జరుగుతుందని వినియోగదారులు కూడా ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిద్ర మేల్కోవాల్సిన అవసరం ఉందని కోరుకుంటున్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల హామీలు వెంటనే అమలు చేయాలి

- సిపిఐ తాలూకా కార్యదర్శి ఎం.నాగార్జున

విశాలాంధ్ర-రాయదుర్గం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఐ తాలూకా కార్యదర్శి ఎం.నాగార్జున డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో విలేక రులతో మాట్లాడుతూ పోలవరం నిర్మాణం ఎప్పుడు పూర్తి చేస్తారని ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే పోలవరం నిర్మాణం పూర్తి చేస్తామని, విశాఖ పరిశ్రమ తరలించకుండా ప్రైవేటీకరణ చేయకుండా విశాఖ ఉక్కు పరిశ్రమకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని, కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణం చేపట్టి పూర్తి చేస్తామని, అమరావతి రాజధాని నిర్మాణ పనులు పూర్తి చేస్తామని, రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాలకు తాగునీరు సాగునీరు అందిస్తామని చెప్పారని గుర్తు చేశారు. వైద్య, విద్య అందు బాటులో తెస్తామని, ఆంధ్రప్రదేశ్ను అన్ని విధాలుగా అభివృద్ధి బాటలో నడిపిస్తామని, రాయలసీమ ఉత్తరాంధ్రను అన్ని విధాలుగా నిధులిచ్చి కాపాడుకుంటామని హామీ ఇచ్చారన్నారు. రైతాంగాని అన్ని విధాలుగా ఆదుకుంటాం అని చెప్పిన రాష్ట్ర లో, కేంద్రంలో అధికార కూటమి ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చి 18 నెలలు కావస్తున్న చెప్పిన హామీలు ఏ ఒక్కటి కూడా కేంద్ర ప్రభుత్వం నిలబెట్టుకుపోవడం సూచనీయమన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలో ప్రైవేటుపరం చేయడానికి పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. నిత్యావసర వస్తువులు, ఆహార వస్తువులు విద్యుత్ చార్జీలు విపరీతంగా పెంచి వినియోగదారులపై అధిక భారం వేస్తున్నారని, పెంచిన విద్యుత్ ఛార్జీల వెంటనే తగ్గించాలని, చౌక దుకాణంలో కేరళ తరహాలో అన్ని రకాల సరుకులు అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను ఈ హామీలను పరిష్కరించకపోతే పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిం చారు. కార్యక్రమంలో రైతు సంఘం తాలూకా కార్యదర్శి తిప్పేస్వామి, రైతు సంఘం నాయకులు కృష్ణా, గౌస్ పీరా, తాలూకా సాయ కార్యదర్శి తేజ, రహీం పాల్గొన్నారు.

30న కడపలో జరిగే భవన నిర్మాణ కార్మికుల ప్రాంతీయ సదస్సుకు తరలిరండి

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఏ.రాజేష్‌గౌడ్

విశాలాంధ్ర-అనంతపురం టౌన్: ఏపీ భవన నిర్మాణ కార్మికుల రాయలసీమ, నెల్లూరు జిల్లాల ప్రాంతీయ సదస్సు ఈనెల 30న కడప జిల్లా కేంద్రంలోని బీసీ భవన్‌లో నిర్వహిస్తున్నట్లు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్‌గౌడ్, ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.రామకృష్ణ తెలిపారు. శనివారం స్థానిక నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో ప్రాంతీయ సదస్సు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏ.రాజేష్‌గౌడ్, వి.రామకృష్ణలు మాట్లాడుతూ రాష్ట్రంలో భవన నిర్మాణ రంగంపై ఆధారపడి జీవిస్తున్న లక్షలాది మంది కార్మికులకు సరైన ఉపాధి, గిట్టుబాటు కూలీ కరువై మరోవైపు ప్రభుత్వాల నుండి హక్కుగా రావాల్సిన సంక్షేమ పథకాలు అందకపోవడంతో దుర్భర జీవితాలను గడుపుతున్నారని పోరాడి సాధించుకున్న భవన నిర్మాణ సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేస్తూ 2019లో వైఎస్ జగన్ ప్రభుత్వం జీవో నెం. 1214ను జారీ చేసిందన్నారు. ఈ జీవోతో కార్మికులకు రాష్ట్రంలో దాదాపు 50 వేల క్లెయిమ్‌లు పెండిరగ్‌లో ఉండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. 2024 ఎన్నికల ముందు కూటమి నాయకులు మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే..భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధ రిస్తామని హామీ ఇచ్చారని అయితే నేటికి అతిగతీ లేదన్నారు. సంక్షేమ బోర్డు పునరుద్ధరణ కోసం ఏఐటీయూసీ, నిర్మాణ కార్మికులతో కలసి ముఖ్యమంత్రి, డిప్యూటి ముఖ్యమంత్రిలకు పోస్టుకార్డులు పంపినా ప్రభుత్వంలో చలనం రాలేదని ఈ క్రమంలోనే సంక్షేమ బోర్డు పునరుద్ధరించేలా ప్రభుత్వాలపై ఒత్తిడి తేవడం కోసం ఈనెల 30న కడపలో నిర్వహించే భవన నిర్మాణ కార్మికుల ప్రాంతీయ సదస్సులో భవిష్యత్ పోరాట రూపకల్పన చేయనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వి.క్రిష్టుడు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రామాంజినేయులు, జిల్లా సహాయ కార్యదర్శి లక్ష్మన్న, ఉపాధ్యక్షులు శివంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరాములు, ఉలిగప్ప, మధు, రసూల్. తదితరులు పాల్గొన్నారు.

గాలి నాణ్యతను పెంచుదాం, ఆరోగ్యకరమైన భవిష్యత్తు నిర్మించుకుందాం

విశాలాంధ్ర-శెట్టూరు: స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్రలో భాగంగా శనివారం మండల కేంద్రంలో ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు మండల స్థాయి అధికారులతో కలిసి స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ నిర్వహించారు డిప్యూటీ ఎంపీడీవో రఘు రామారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బాధ్యతగా తమ ఇంటి దగ్గర మొక్కలు నాటాలని తెలిపారు అంగన్వాడి టీచర్తో విద్యార్థితో కలిసి అంబేద్కర్ విగ్రహం నుంచి బస్టాండ్ వరకు నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఇంటి నుండి పొడి చెత్త తడి చెత్తను సేకరించి చెత్త నుండి సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రతి ఒక్కరూ దీనిలో భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సురేంద్ర ప్రసాద్, ప్రిన్సిపాల్ అనుమాయమ్మ, సూపర్వైజర్ మునియమ్మ, పంచాయతీకార్యదర్శి గోవిందు, ఏఎన్ఎం సుధా, అంగన్వాడి టీచర్లు అపర్ణ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

జెడ్పీ స్కూల్‌లో..

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం -(వ్యక్తిగత మరియు సామాజిక పరిశుభ్రత థీమ్) లో భాగంగా మానవ హారం,ర్యాలీ, మొక్కలు నాటు కార్యక్రమం, విద్యార్థులకు చేతుల పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమాలు ఎంపీడీవో దాస నాయక్ ప్రారంభించారు. కార్యక్రమానికి పరిపాలనాధికారి బలరాంరావు డిప్యూటీ ఎంపీడీవో యోగానంద జిల్లా పరిషత్ హైస్కూల్లో ప్రదోన ఉపాధ్యాయులు అబ్దుల్ మునాఫ్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ధనుంజయ ఉపాధ్యాయులు, పంచాయితీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటించాలి

విశాలాంధ్ర-పామిడి: స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా 3వ శనివారం పరిశుభ్రత డ్రైవ్ పామిడి మండల పరిధిలోని 20 గ్రామపంచాయతీలలో శనివారం వ్యక్తిగత, సమాజ పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో తేజోత్స్న, అశ్వత్ నాయుడు, రామ్ కుమార్, మాట్లాడుతూ గ్రామాలలో బహిరంగ ప్రదేశాల్లో చెత్త పారవేయడం, బహిరంగ మూత్ర మల విసర్జన చేయడం పూర్తిగా నిషేధమని, అందరూ పబ్లిక్ టాయిలెట్లు వినియోగించు కోవాలని, గ్రామ పరిశుభ్రతలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. స్కూళ్లలో విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు సరిగా కడుక్కోవడం, శుభ్రమైన పరిసరాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చారు. పట్టణాలకే పరిమితమైపోయే పరిశుభ్రత అలవాట్లను గ్రామాల్లోనూ బలంగా అలవరచుకోవాలన్న లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమం ప్రజల్లో మంచి మార్పులు తీసుకొస్తోందని తెలిపారు.

ఆరోగ్య కేంద్రాల్లో పరిసరాల పరిశుభ్రత పాటించాలి

విశాలాంధ్ర-అనంతపురం: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా కార్యాలయం ఆవరణలో స్వచ్ఛ ఆంధ్ర "కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్యశాఖ జిల్లా అధికారి డాక్టర్ ఈ బి దేవి తమ కార్యాలయ సిబ్బందితో కలిసి శనివారం కార్యాలయం ఆవరణం ప్రాంతాన్ని శుభ్రపరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఆసుపత్రి ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. ఆరోగ్యమే మహాభాగ్యమని కావున ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియపరిచారు, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో బాధ్యతగా పాల్గొంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి గిరిజ మనోహర్ రావు, డాక్టర్ శ్రీనివాస రెడ్డి,మలేరియా అధికారి ఓబులు, డెమో నాగరాజు,హెచ్ ఈఈఓ త్యాగరాజు, ఆరోగ్య బోధన అధికారి గంగాధర్, బలరాంరెడ్డి,ఎన్ హెచ్ ఎం.కిషోర్, సురేష్, ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ కుస్తీ పోటీలకు విద్యార్థిని ఎంపిక

విశాలాంధ్ర-పామిడి: పామిడి ఐదవ వార్డ్ స్కూల్ (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల)లో ఆరో తరగతి చదువుతున్న దాసరి లావణ్య డిసెంబర్ 31 నుండి జనవరి 6 వరకు ఢిల్లీలో జరగనున్న జాతీయ స్థాయి కుస్తీ పోటీలకు ఎంపిక కావడం పాఠశాల సంబరాలు చేసుకున్నారు. ఎంఈఓ జయ నాయక్ లావణ్యను అభినందిస్తూ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. క్రీడల పట్ల బాలిక చూపుతున్న కృషి, పట్టుదల, శ్రమ ఆదర్శనీయమన్నారు. రాష్ట్ర స్థాయిలో మెడల్ సాధించడం చిన్న విషయం కాదని, లావణ్య ప్రదర్శన పామిడి మండలానికి, జిల్లాకు మంచి పేరు తెచ్చిందన్నారు. పాఠశాల హెచ్‌ఎం యన్. శ్యామల మాట్లాడుతూ, లావణ్య విజయానికి ప్రధాన కారణం స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్న కుస్తీ కోచ్ రాఘవేంద్ర శిక్షణ, మార్గదర్శకత అని తెలిపారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ శణ్ముఖ,, ఉపాధ్యాయులు ఎం.అనసూయ, పి. క్రిష్టప్ప, ఎం. శకుంతల, టి. భారతి దేవి, టి.లక్ష్మి నారాయణ, యన్. పుష్పశీలా, ఏ.బి. మాధవి (ఆర్ట్ , క్రాఫ్ట్), మంజుల పాల్గొన్నారు.

వైసీపీ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడిగా ప్రభుదాస్

విశాలాంధ్ర-నార్పల : వైసీపీ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడిగా ప్రభుదాస్ శనివారం నియమితులయ్యారు. 2029, ఎన్నికల్లో రాష్ట్రానికి మళ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి పార్టీకి సేవ చేస్తానని, మండలంలోని దళితుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పార్టీ కోసం పనిచేస్తానని తెలియజేశారు.

స్వచ్ఛ భారత్ ప్రతిపౌరుడి విధి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం : స్వచ్ఛ భారత్ ఒక ప్రభుత్వ పథకం మాత్రమే కాదు, ప్రతి పౌరుడు పాటించాల్సిన బాధ్యత అని ముఖ్య అతిథులు కళ్యాణదుర్గం మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ అన్నారు. కళ్యాణదుర్గం మున్సిపాలిటీ 18వ వార్డులో స్వచ్ఛ భారత్ కార్యక్రమం శనివారం ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. కోట వీధిలోని జడ్‌పి గర్ల్స్ హైస్కూల్ ఆవరణం పాఠశాల మైదానం, వీధులు, కాలనీల్లో పేరుకున్న చెత్తను తొలగించడం, మురికివాడలను శుభ్రపరచడం, గుంతల శుభ్రత, చెత్త సేకరణపై ప్రత్యేక దృష్టి సారించారు. పాఠశాల విద్యార్థులకు, కాలనీ ప్రజలకు వ్యక్తిగత పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, చెత్త వర్గీకరణ, పునర్వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతిరోజూ చెత్తను వర్గీకరించి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, టీడీపీ నాయకులు, 18వ వార్డు ఇంచార్జ్ రామన్న, రామాంజనేయులు, డీలర్ నాగప్ప, దాసరి నవీన్, పొగాకుల రమణ, బోయ మారుతి పాల్గొన్నారు.

గుత్తి రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేయండి

విశాలాంధ్ర-గుత్తి : రైల్వే స్టేషన్ అభివృద్ధి పరచాలని గుత్తి తహశీల్దార్ కార్యాలయం వద్ద వైసీపీ ఐటీ విభాగం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ గుత్తిస్టేషన్ ఏర్పడి 159 సంవత్సరాలు కావస్తున్నా అభివృద్ధి అందనంత దూరంలో ఉందని పేర్కొన్నారు . అమృత్ మహోత్సవ్‌లో గుత్తి స్టేషన్ ఉన్నప్పటికీ నూతన స్టేషన్ నిర్మాణం కూడా పునాదులు తీసి వదిలేశారు. ఇప్పటికైనా నిధులు కేటాయించి అన్ని రైళ్లు గుత్తిలో ఆపేవిధంగా చొరవచూపించాలన్నారు.స్టేషన్ చుట్టుపక్కల కొత్త పార్కులు ఏర్పాటు చేయాలన్నారు. గుత్తి షెడ్‌లో దాదాపు 300 ఇంజిన్లు నిర్వహిస్తున్నా గుర్తింపు లేదన్నారు. అలానే గుత్తి గుంతకల్లు నుండి హైదరాబాద్ విజయవాడ బెంగళూరు గోవా చెన్నైకు కొత్త ప్యాసింజర్ రైళ్ళను నడపాలని సూచించారు. ఎప్పటి నుండో అడుగుతున్నా గుంతకల్లు రైల్వే జోన్ ఇవ్వడం లేదు విభజన చట్టం ప్రకారం కేటాయించిన కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి నిధులు కేటాయించ వివక్ష చూపుతున్నా రని.. పెద్దఎత్తున నిరసన చేస్తామని ప్రభుత్వాలకు హెచ్చరించారు. వైసీపీ కౌన్సి లర్ వరద రాజులు ప్రచారకమిటి మండల అధ్యక్షుడు దేవేంద్ర నాయకులు గాదిలింగ అనుష్ రెడ అరుణ్ కుమార్, సుభాష్ చంద్రబోస్ ఖాజా పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌లో సమస్యలను పరిష్కరించాలి..

విశాలాంధ్ర-గుత్తి: డిసెంబర్ 13న ఆరవ అదనపు జిల్లా జడ్జి, గుత్తి మండల న్యాయ సేవా సమితి చైర్మన్ బి సాధుబాబు ఆదేశాలతో డిసెంబర్ 13న జరగబోయే నేషనల్ లోక్ అదాలత్ గురించి గుత్తి ఆరవ అదనపు జిల్లా జడ్జి కోర్ట్ హాల్లో శనివారం గుత్తి సీనియర్ సివిల్ జడ్జ్ యం. కాశీ విశ్వనాథ చారి, జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ బి.శ్వేతా ఆధ్వర్యంలో రివ్యూ సమావేశం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి.కాశీ విశ్వనాథ చారి మాట్లాడుతూ హైకోర్టు ఉత్తర్వులు మేరకు రాజీ కాబడిన కేసులు మొత్తం పెద్ద సంఖ్యలో పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుత్తి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.డి రత్నం, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సీఐ ఉమాదేవి, ఏజీపీ ఫక్రు భాషా సీనియర్ న్యాయవాదులు ఆర్ .వి చలపతి, జడ్.సతీష్, వి.సి గంగాధర్ కుమార్ కెనరా బ్యాంక్ మేనేజర్ బిఎస్ఎన్ఎల్ కార్యాలయం గుత్తి పామిడి పెద్దవడుగూరు సిఐ, ఎస్సై కోర్ట్ కానిస్టేబుల్ టైపిస్ట్ ఎస్.సాదిక్ వలి కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

నీటి ట్యాంకుకు కొత్త మోటార్ ఏర్పాటు

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని అంబేద్కర్‌నగర్ 15వ వార్డులోని బాబు డాక్టర్ కాలనీలో ఉన్న నీటి ట్యాంకుకు శనివారం కొత్త మోటర్ ఏర్పాటు చేసినట్లు 15 వార్డు కౌన్సిలర్ బోసి అంజనమ్మ టీడీపీ వార్డ్ ఇంచార్జ్ బోసి రామచంద్ర చెప్పారు. వార్డులో నీటి ట్యాంకుకు మోటర్ మరమ్మతులై నీరు లేక తీవ్ర ఇబ్బందులు చెందుతున్నామని కాలనీ ప్రజలు వార్డు కౌన్సిలర్ అయిన అంజనమ్మ సమస్యను తెలియజేశారు. దీంతో వెంటనే ఎమ్మెల్యే జెసి. అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జెసి. ప్రభాకర్ రెడ్డిల దృష్టికి తాము తీసుకెళ్లగా వారి ఆదేశాలతో మున్సిపల్ అధికారులు నీటి ట్యాంకుకు కొత్త మోటర్ బిగించారు. కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

ఆక్రమణదారులకు నోటీసులు

విశాలాంధ్ర-యల్లనూరు : ఎల్లనూరు గ్రామంలో విస్తరించి ఉన్న అటవీ శాఖ భూములను ఆక్రమించుకుని సాగు చేసుకుంటున్న రైతులకు అటవీ శాఖ అధికారులు నోటీసులు పంపిణీ చేశారు. అటవీశాఖ అధికారి జగన్నాథ్ మాట్లాడుతూ రైతులు సాగు చేసుకుంటున్న అటవీ భూములను సర్వే చేసి భూములను గుర్తింపు రాళ్లను పాతి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

వాయు కాలుష్యాన్ని తగ్గించాలి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు అందరు కృషి చేయాలని తహసిల్దార్ మునివేలు అన్నారు. శనివారం బొమ్మనహాళ్లలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో నిర్వహించారు. మహిళలు, అంగన్వాడి సిబ్బంది,సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, ప్రజలుపాల్గొనగా స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ గౌరీ శంకర్, పంచాయతీ కార్యదర్శి కృష్ణారావు, సర్పంచ్ లాలు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో స్వచ్ఛ భారత్

విశాలాంధ్ర-కణేకల్లు : మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో మూడో శనివారం స్వచ్ఛ భారత్ శుభ్రత కార్యక్రమం నిర్వహించారు, రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది కార్యాలయ ఆవరణం, గది గదుల్లో, పార్కింగ్ స్థలాలను చెత్తను తొలగించారు.

ప్లాస్టిక్‌ను వీడుదాం..

విశాలాంధ్ర-యాడికి: స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో వీర్రాజు ఈఓఆర్డి శశికళ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో పంచాయతీ కార్యాలయం నుండి భారీ ర్యాలీగా బయలుదేరి కోన రోడ్డు ప్రధాన కూడలిలో పంచాయతీ కార్మికులు, సచివాలయ, అంగన్వాడి సిబ్బంది, కలిసి భారీ మానవాహారంగా ఏర్పడ్డారు. ఎంపీడీవో వీర్రాజు మాట్లాడుతూ ప్లాస్టిక్‌ను నివారించి పర్యావరణాన్ని ప్రతి ఒక్కరూ కాపాడాలన్నారు,

ఈ పంట జాబితా విడుదల..

విశాలాంధ్ర-కూడేరు: మండలంలోని ప్రతి గ్రామపంచాయతీ రైతు సేవా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఖరీఫ్‌లో చేపట్టిన ఈ పంట జాబితాను రైతు సేవా కేంద్రంలో ప్రదర్శించామని వ్యవసాయ అధికారి శుభకర్ విలేకరులకు తెలియజేశారు. శనివారం గొట్టుకూరులో జరిగిన కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శుభకర్ మాట్లాడుతూ రైతులు తమ తమ పేర్లను ఆయా గ్రామాల రైతు సేవ కేంద్రాలలో పరిశీలించుకోవాలని, తప్పు ఒప్పులు తేడా ఉన్న వెంటనే సంబంధిత అధికారికి గ్రీవెన్స్‌ను సోమవారంలోగా ఇవ్వాలన్నారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర-గుమ్మగట్ట: గుమ్మగట్ట గ్రామ పంచాయితీలో శనివారం 'స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర' కార్యక్రమాన్ని ఎంపిడిఓ వి.జయరాములు,ఏఎన్ఎం మరియు హెల్త్ వర్కర్ల సహాయంతో పంచాయతీ కార్యాలయం నుండి గ్రామంలోని పలు వీధులలో ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వ్యక్తిగత పరిశుభ్రత, స్వచ్ఛత, సురక్షిత ఆహారం, తాగునీటి వాడకంపై పలు సూచనలు చేశారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నినదించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పంచాయితీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది,గ్రామ ప్రజలు,విద్యార్థులు పాల్గొన్నారు.

సంస్కృతి, సాంప్రదాయాలు మరువకూడదు

విశాలాంధ్ర-రాప్తాడు : ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న కొద్దీ సంస్కృతి సంప్రదాయాలు కొరవడుతున్నాయని, భావితరాలు మరవకుండా వాటిని కొనసాగించాల్సిన అవశ్యకత ఉందని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు ఎంపీడీఓ బి.విజయలక్ష్మి ఆధ్వర్యంలో పండమేరు వెంకటరమణ స్వామి దేవస్థానం వద్ద మొదటిసారిగా శనివారం జరిగిన కార్తీక వనభోజన మహోత్సవం సందడి వాతావరణంలో నిర్వహించారు. ఎమ్మెల్యేతో పాటు స్పెషల్ ఆఫీసర్ రామ్మోహన్, తహశీల్దార్ బి.విజయకుమారి, ఇతర ప్రభుత్వ అధికారులు, టీడీపీ నాయకులు, పట్టణ ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు. పార్కులో ఉసిరిక చెట్టు నాటి పూజలు నిర్వహించిన అనంతరం అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళలతో కలసి ఆటల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. తర్వాత అంతా కలిసి సామూహిక వన భోజనం చేశారు. ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వలన గ్రామాల్లో ఐక్యత ఏర్పడుతుం దన్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి ఎమ్మెల్యే సునీత బహుమతులు అందజేశారు. ఎమ్మెల్యేను ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది సన్మానించారు.

వృద్ధురాలు ఆత్మహత్యాయత్నం ..

విశాలాంధ్ర -విడపనకల్లు : మండలంలోని హవలిగి గ్రామనికి చెందిన 85 ఏళ్ల బోయ సుంకమ్మ భర్త లేట్ గంగన్న శనివారం సాయంత్రం దారుణమైన ఆత్మహత్య యత్నం చేశారు. ఆమె విడపనకల్లు హెచ్ఎల్‌సి కాలువలో దూకడానికి ప్రయత్నించినప్పుడు ఆమె చేతికున్న రాగి గాజులు కాలువ గట్టుకు కాంక్రీట్ మధ్యలో ఇనుప కడ్డీకి తగులుకుని వేలాడుతూ కేకలు వేయడంతో అక్కడే ఉన్న కొందరు పైకి లాగి చూడగా ఇనుప కడ్డీ చేతిని కోసుకొని రక్తం అధికంగా పోవడంతో పిహెచ్సికి ఆటోలో పంపించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఆసుపత్రికి చేరుకుని వివరాలు అడిగి తెలుసుకుని ఆమెకు మెరుగైన వైద్యం కోసం ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు.

P.V. KRISHNA KISHORE DEGREE COLLEGE
(Affiliated to S.K. University, Rc.No.B9/93, Dated: 22-07-1993)
Near R.T.C Bus-Stand, ANANTHAPURAMU - 515001. (AP)

AP OAMDC-2025 SPOT & CATEGORY-B ADMISSIONS (2025-26)

AP OAMDC Spot admissions for left over vacancies along with EWS & Category – B in DEGREE Course will be held from 17-11-2025 to 20-11-2025 at the college office form 9.00 AM to 5.00 PM. The interested students may attend with all original certificates along with necessary fee. The admissions will be made as per the APSCHE guidelines.

DEGREE COURSES	B.A -Honours ECONOMICS & POLITICAL SCIENCE	B.COM – Honours – COMPUTER APPLICATIONS & GENERAL	B.B.A-Honours	B.C.A- Honours	B.SC-Honours - COMPUTER SCIENCE, ELECTRONICS & STATISTICS
	B.SC – Honours – LIFE SCIENCES	MICROBIOLOYGY	BIOTECHNOLOGY	FOOD SCIENCE & TECHNOLOGY	BOTANY, ZOOLOGY

Eligibility:

1. The candidates who have not taken admission at any college.
2. 10+2 candidates are eligible through Recognized Board.

Contact:

8886630038, 9550417643, 9492594308, 9985714598.

Sd/-Principal.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 16, నవంబరు 2025

అధికారులు, నాయకులు సమన్వయంతో పనిచేయాలి

ఎమ్మెల్యే బాలక్రిష్ణ

విశాలాంధ్ర–చిలమత్తూరు: ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ మూడు రోజుల పర్యటనలో భాగంగా శనివారం కొడికొండ హిల్స్ గెస్ట్ హౌస్‌లో మండల నాయకులు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు, ఆయన మాట్లాడుతూ మండలంలో సమస్యలు తలెత్తకుండా అధికారులు నాయకులు సమన్వయం పాటించి ముందుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీనివాస్, కోఆర్డినేటర్ రంగారెడ్డి, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీదేవి, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ, సీనియర్ నాయకులు అంజనప్ప, గౌరీ శంకర్, పందిపర్తి గంగాధర్, మాజీ ఎంపీటీసీ సూర్యనారాయణ, డిష్ ఆంజనేయులు, మీసేవ సూరి, మార్కెట్ యాడ్ చంద్ర నాయక్, జనసేన మండల్ కన్వీనర్ ప్రవీణ్, అగ్గి శ్రీనివాసులు, రమణ, సహకార సంఘం అధ్యక్షులు అంజనమ్మ, భయపరెడ్డి, నాగార్జున, తిప్పారెడ్డి, బాలాజీ, బలిజపల్లి అశ్వ తప్ప, చెరువు కమిటీ అధ్యక్షులు విశ్వనాథ్ రెడ్డి, మల్లీ రెడ్డి, తహసిల్దార్ వెంకటేష్, ఎంపీడీవో రమణమూర్తి, ఏపిఎం నారాయణ, ఏపీవో అమరావతి తదితరులు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

తోటి వారిని ప్రేమించాలని చాటిచెప్పిన మహనీయుడు సత్యసాయి

బాబా మహాసమాధిని దర్శించుకున్న కేంద్ర మంత్రి

విశాలాంధ్ర–పుట్టపర్తి: అందరినీ ప్రేమించు సేవించు అనే గుణం ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు సత్యసాయి అని వాణిజ్య,పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. శనివారం ప్రశాంతి నిలయం చేరుకోగా సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ట్రష్టి ఆర్జే రత్నాకర్, కలెక్టర్ శ్యాంప్రసాద్ ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ సత్య సాయి మహా సమాధిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. 2016లో ఇక్కడకు వచ్చానని మళ్లీ సత్యసాయి మహాసమాధిని దర్శించు కోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రశాంతి నిలయం మందిరంలో అందరినీ ప్రేమించు , సేవించు అనే గుణం ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు సత్యసాయి బాబా అని కొనియాడారు. ప్రశాంతి నిలయంలో వాతావరణం మనిషికి మానసికల్లాసాన్ని ఆధ్యాత్మిక చింతనను చేకూర్చుతుందన్నారు. ప్రశాంతంగా జీవించు ప్రశాంతతను పంచు సేవా గుణాన్ని అలవర్చుకోవని సత్యసాయి చూపిన మార్గం అనుసరణీయమన్నారు. పేదలకు అత్యాధునిక వైద్య సేవలు అందించేందుకు సత్యసాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఎంతో కృషి చేస్తోందన్నారు. నాకు తెలిసినంతవరకు సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి లోనే ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడా లేని వైద్యం పేదలకు అందుతోందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ శ్యాంప్రసాద్,బిజెపి నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, జిఎం శేఖర్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, సామకోటి ఆదినారాయణ పాల్గొన్నారు.

ఘనంగా స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర..

విశాలాంధ్ర–ధర్మవరం: స్థానిక కే.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛంద్ర-స్వర్ణాంధ్రలో భాగంగా "వ్యక్తిగత, సమాజ పరిశు భ్రత" ఆరోగ్యం-పరిశుభ్రత ప్రాముఖ్యత " కార్యక్రమాన్ని ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.బి.గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్, డాక్టర్ కె.ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. డా.కె.ప్రభాకర్ రెడ్డి, గోపాల్ నాయక్ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, పద్ధతులు పాటించడం, అలాగే పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, సురక్షితమైన నీరు, ఆహారాన్ని ఉపయోగించడం వంటి సామాజిక పరిశుభ్రత చర్యలు తీసుకోవాలి అని తెలిపారు. వ్యాధులు వ్యాప్తి చెందకుండా నివారించడంలో సహాయపడతాయి అని, మన ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి అని తెలిపారు. అనంతరం కళాశాల ఆవరణలో రోడ్డు మీద మట్టినివేసి, చెత్త శుభ్రపరచి స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎ.కిరణ్‌కుమార్, డా.బి.త్రివేణి, ఎస్.పావని, ఎం.భువనేశ్వరి, వి.హైమావతి, సరస్వతి, బి.ఆనంద్, జి.మీనా, జి.ధనుంజయ అధ్యాపకేతర సిబ్బంది ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు.

ఉపముఖ్యమంత్రిపై ఇష్టానుసారం మాట్లాడితే ఊరుకోం

విశాలాంధ్ర–ధర్మవరం: ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌పై పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఇష్టానుసారం నోరు పారేసుకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి హెచ్చరించారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ పత్రంలో 45.80 ఎకరాల భూమి ఉండేది అని, అది వెబ్లాండ్‌లో 77.54 ఎకరాలకు ఏ విధంగా పెరిగిందో అక్కడే మీ అవినీతి కబ్జాల బాగోతం బయటపడిందని తెలిపారు. సర్వేనెంబర్ 295, 296లో ఏ విధంగా భూమి పెరిగిందో ప్రజలకు తెలియజెప్పాలని పెద్దిరెడ్డికి సవాల్ విసిరారు. పెద్దిరెడ్డిలో నిజాయితీ ఉంటే మీరు దోషులు కాకపోతే మీరే సి.బి.ఐ ఎంక్వైరీని కోరి మీ నిజాయితీని నిరూపించుకోవాలని వారు సవాల్ విసిరారు. నేటి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిస్వార్థ నాయకుడని దేశంలో ఎక్కడా లేనివిధంగా స్వయంగా అటవీశాఖ మంత్రి పర్యటించి మీ దోపిడిని భూ భాగోతాన్ని ప్రజల దృష్టికి తీసుకొని రావడం జరిగిందని తెలిపారు. అటవీశాఖ భూములు పెద్దిరెడ్డి కబ్జా చేసేది వాస్తవమేనని వారు తెలిపారు. అనవసరంగా రాజకీయం చేస్తూ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లపై విమర్శలు చేయడం ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు. పెద్దిరెడ్డి భూభాగోతం కూడా పవన్ కళ్యాణ్ హెలికాప్టర్లో షూట్ చేసి ప్రజలకు వివరించడం జరిగిందని తెలిపారు. ఇకనైనా పెద్దిరెడ్డి బుద్ధి తెచ్చుకొని నోరు అదుపులో పెట్టుకొని తిరుమల కల్తీ నెయ్యి విషయములో వైసీపీ నాయకుల తప్పు, అవినీతి బాగోతం బయటపడుతుందని విచారణ ఎదుర్కొంటున్న సీఐను సీట్ అధికారుల ముందు హాజరవుతున్న క్రమంలో ట్రైన్‌లో వస్తున్న సిఐని హత్య కావించా రని ప్రజలు కూడా అనుకుంటున్నారని, సీఐ అనుమానస్పద మృతి పై నిజ నిజాలు బయటకు తీయాలని కోరారు.

డ్రోన్ వినియోగంపై ప్రయోగాత్మక అవగాహన

విశాలాంధ్ర–అగళి : మండలంలోని ఎచ్ డి హళ్లి గ్రామ పంచాయతీలో రైతు పొలంలో శనివారం డ్రోన్ వినియోగంపై ప్రయోగత్మాకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ప్రజా ప్రతినిధుల ద్వారా ప్రారంభం చేసి, రైతులకి డ్రోన్ మధుడి గ్రామానికి చెందిన శ్రీ కృష్ణ కిసాన్ డ్రోన్ రైతు మిత్ర గ్రూప్ సభ్యులకు పూర్తి ధర 9.8 లక్షలు, రైతు వాటా 2 లక్షలు, 7.84 లక్షలు సబ్సిడీ 80 శాతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సబ్సిడీతో రాష్ట్రీయ కృషి వికాస్ యోజన కింద డ్రోన్ పంపిణీ చేసారు. మండల స్థాయిలో ఎచ్ డి హళ్లి పంచాయతీలో రైతు పొలంలో జడ్పీటీసీ ఉమేష్, కన్వీనర్ తిప్పే స్వామి, సింగల్ విండో అధ్యక్షులు కుమార్‌స్వామి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కేంచు యాదవ్, వ్యవసాధికారి నాగరాజు,జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు రమేష్, మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ ఎంపీపీ బసవరాజు, క్లస్టర్ కో కన్వీనర్ శివన్న, బిసిసెల్ నాయకులు రాజగోపాల్, నాయకులు రాజన్న, ద్వారా ప్రారంభం చేసి, రైతులకి డ్రోన్ 8-10 నిమిషాలలో ఎకరా పొలంను 10 లీ. నీటితో పురుగు మందులు, నానో యూరియా, నానో డిఏపి, నానో కాంప్లెక్స్ పిచికారి చేశారు.

ఘనంగా భగవాన్ బీర్స ముండా జయంతి వేడుకలు

విశాలాంధ్ర–ధర్మవరం: ఆదివాసీలు గిరిజనుల ఆరాధ్య దైవం కీర్తిశేషులు భగవాన్ బీర్సా ముండా 150వ జయంతి వేడుకలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దేవరకొండ రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతు నవంబర్ 15-1875లో జార్కండ్ ఉలిహాటు అనే గ్రామంలో జన్మించి, ఆదివాసి-గిరిజనుల్లో పోరాట భావాలను పాదుకొల్పిన మొట్ట మొదటి వ్యక్తి అని తెలిపారు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా స్వయం పాలన కోసం సమర సంఖారావం పూరించిన తొలి బాణం భగవాన్ బీర్స ముండా అన్నారు. ఆదివాసి , గిరిజనుల హక్కులకోసం గొంతు విప్పి గర్జించిన సింహం జమిందారి విధానాలకు వ్యతిరేకంగా పోరాడిన అడవి బిడ్డ అని తెలిపారు. 22 సంవత్సరాలకె బ్రిటిషర్లపై యుద్ధ ప్రకటన చేసి కుంతి తామర్ - బసియా - రాంచి ప్రాంతాలలో ఉద్యమాన్ని నడిపారని తెలిపారు. ఆదివాసీ గిరిజనులందరు చదువుకోవాలని ఆరాటపడే వారని తెలిపారు. కార్యక్రమంలో ఎం-చౌడప్ప, కునుతూరు గోపాల్, వెంకటరమణ స్వామి, గుజ్జల నాగరాజు, సాకే కిరణ్ , కిష్టయ్య, వీర తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎంఎస్ఎస్ పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర–ధర్మవరం: జన విజ్ఞాన వేదిక, యుటిఎఫ్ ప్రచురించిన మెంటల్ ఎబిలిటీ మెటీరియల్ పుస్తకాలను ధర్మవరం పట్టణ యుటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో ధర్మవరం మున్సిపాలిటీ ఉన్నత పాఠశాలలో ఎన్ఎంఎంఎస్ పరీక్ష రాసే విద్యార్థులకు ఉచితంగా రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఆదిశేషు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి రామకృష్ణ నాయక్ పంపిణీ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ బిఎస్సార్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలు, శాంతినగర్, శివానగర్, సుందరయ్య నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఈ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశామని తెలిపారు. విద్యార్థులు ఈ పరీక్షల్లో విజయం సాధిస్తే కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరానికి 12,000 చొప్పున నాలుగు సంవత్సరాలు పాటు విద్యార్థులకు ఉపకార వేతనం ఇస్తుందన్నారు. విద్యార్థులకు ఉపయోగపడే ఇలాంటి మంచి పుస్తకాన్ని ఉచితంగా ఇవ్వడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు బృందం జ్యోతిలక్ష్మి, మేరీ వరకుమారి, రాజేశ్వరరావు, ఉమాపతి, వారికి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి లోకేష్ , ఓకేనా ధర్మవరం యూటీఎఫ్ పట్టణ శాఖ నాయకులు నాగిరెడ్డి, హెచ్ రామాంజనేయులు ,సాయి గణేష్, నాగేంద్రమ్మ పాల్గొన్నారు.

తిరుమలకు పాదయాత్ర ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

విశాలాంధ్ర - హిందూపురం : పట్టణంలో బాలాజీ నగర్ నందు ఉన్న వేంకటేశ్వర స్వామి దేవాలయం నుండి తిరుమల వెంకటేశ్వర స్వామికి పాదయాత్ర బృందం వారు, తిరుమలకి 522 మందితో పాదయాత్ర చేస్తున్న కార్యక్రమాన్ని మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, హిందూపురం నుండి తిరుమలకి ఎంతో భక్తి శ్రద్ధలతో 7 రోజుల పాటు చేసే వీరి పాదయాత్రకు ఎటువంటి ఆటంకాలు రాకుండా వారి నడక ప్రయాణం సజావుగా జరగాలని కలియుగ దేవుడైన వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని క్షేమంగా తిరుగు ప్రయాణం చేయాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల వెంకటేశ్వర పాదయాత్ర బృందం అధ్యక్షుడు పురుషోత్తమరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ సుబ్బు,పేట వెంకటేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ భగీరథ నవీన్, ఆలయ కమిటీ సభ్యులు టి.పి. వెంకటేశులు, పాదయాత్ర బృందం సభ్యులు సురేష్‌రెడ్డి, గోపాల్, హనుమంతురెడ్డి, శీనా తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీలకు మంచి చేసింది.. చేసేది కూటమి ప్రభుత్వమే..

ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్

విశాలాంధ్ర–ధర్మవరం: ముస్లిం, మైనార్టీలకు మంచి చేసింది, చేసేది కూటమి ప్రభుత్వం మాత్రమేనని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. రాష్ట్రంలో ఇమామ్, మౌజన్ లకు వేతనాలు చెల్లింపుపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఒకే సారి 2వ విడుతలో 90కోట్లు విడుదల చేసిన సందర్భంగా ముస్లిం, మైనార్టీలతో కలిసి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం మాట్లాడుతూ ఇమామ్‌కు 10వేలు, మౌజన్ కు 5వేలు చెప్పున ఒక్కొక్క మజీద్‌కి 15వేల రూపాయలు ప్రభుత్వం అందిస్తోంది అని తెలిపారు. ఇందులో 12 నెలలకు ఒక్క మసీదుకు లక్షా 80వేలు చొప్పున ధర్మవరం పట్టణంలోని 32 మసీదులకు 57లక్షల 60వేలు అందించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఉన్న 58 మసీదులకు గాను కోటి 4లక్షల రూపాయలు అందడం జరిగిందన్నారు. ఫిబ్రవరి లో తొలి విడుతలో ఇమామ్, మౌజన్లకు 45కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ముస్లిం మైనారిటీలకు హామీ ఇచ్చిన 24 గంటల్లోపే మాట నిలబెట్టు కుంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు 2వ విడుతలో 90కోట్లు విడుదల చేశారన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ముస్లింలను కేవలం ఓటు బ్యాంక్ గా మాత్రమే చూసిందన్నారు. మైనార్టీల సంక్షేమాన్ని ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ప్రజల సంక్షేమానికి ఏమాత్రం లోటు చేయడం లేదన్నారు.

గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

విశాలాంధ్ర–ధర్మవరం : పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్‌నగర్‌లో గల ప్రధాన పౌరశాఖ గ్రంథాలయంలో రెండవ రోజు గ్రంథాలయ వారోత్సవాలను గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి పాటకుల నడుమ ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హెడ్మాస్టర్లు మహాలక్ష్మి, కవిత హాజరు కావడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ గ్రంథాలయాలు విద్యార్థులకు నిరుద్యోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. విలువైన సమయాన్ని వృధా చేయకుండా గ్రంథాలయంలో లభించు పుస్తకాలను సద్వినియోగం చేసుకొని, పుస్తక ప్రదర్శనలు కూడా తిలకించినప్పుడే సరైన విజ్ఞానం పెంపొందించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది రాము, రమణా నాయక్ ,సరస్వతమ్మ, ముకుందా, గంగాధర్ 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

బాలకృష్ణ పర్యటనలో పాల్గొనండి : మంత్రి సవిత

విశాలాంధ్ర–పెనుకొండ: సోమందేపల్లిలో జరిగే ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం విజయవంతం చేయాలని నియోజకవర్గంలోని కార్యకర్తలకు నాయకులకు మంత్రి సవిత పిలుపునిచ్చారు, విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సినీ నటుడు నందమూరి బాలకృష్ణ విచ్చేయుచున్నారని సోమందేపల్లిలో కృష్ణదేవరాయల విగ్రహ ఆవిష్కరణ హిందూపురంలో కనకదాసు జయంతి కార్యక్రమాలలో పాల్గొంటాడని తెలిపారు.

సత్యసాయి భక్తులకు ఉచిత బస్సు సౌకర్యం

విశాలాంధ్ర–పుట్టపర్ : సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలు పురస్కరించుకొని ఆర్టీసీ పుట్టపర్తి బస్టాండు నుంచి ప్రశాంతి నిలయం రైల్వే స్టేషన్ వరకు ఉచిత బస్సులను నడుపుతున్నామని డిపో మేనేజర్ ఇనయతుల్ల పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ పర్యాటకులు రైల్వే స్టేషన్ నుంచి ప్రశాంతి నిలయం చేరుకోవడానికి ఆర్టీసీ యాజమాన్యం ఈ సౌకర్యాన్ని కల్పించిందన్నారు. మహిళలతో పాటు పురుషులు కూడా ఉచితంగా ప్రయాణించవచ్చని తెలిపారు. నవంబర్ 14వ తేదీ నుంచి 23 వరకు పర్యాటకులకు ఈ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు..

విశాలాంధ్ర–గోరంట్ల: గోరంట్ల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని గోరంట్ల పోలీసులు ప్రధానోపాధ్యాయులు బి.ఈశ్వర్ ప్రసాద్‌కి సూచించారు ఈ మేరకు పాఠశాల భద్రత కోసం, పాఠశాల ఆస్తుల పరిరక్షణ కోసం ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో దాతల సహకారంతో 2001 ,2002 విద్యార్థులు, బిజెపి నాయకుడు వడల చంద్రారెడ్డి, సీసీ కెమెరాల శేషు, వారి దాతల విరాళాలతో పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, పాఠశాల ఆవరణం మొత్తం సీసీ కెమెరా నిఘాలో ఉందని అందరూ గమనించాలని, పాఠశాల ఆస్తులును కాపాడాలని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. అనంతరం దాతలకు అభినందనలు, ధన్యవాదాలు తెలియజేశారు.

ప్లాస్టిక్‌ను నిషేధిద్దాం ..

విశాలాంధ్ర–అమడగూరు: మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన స్వచ్ఛ్ ఆంధ్ర-స్వర్ణాంధ్రలో భాగంగా ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించేందుకు స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన ర్యాలీ ప్రజలను అలరించింది. ర్యాలీనీ బస్టాండ్ ఆవరణలో విద్యార్థులు మానవ హారం ఆకారంలో చేరి ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, పర్యావరణ రక్షణకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఎంఈఓ జిలాన్ భాష ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్ల పర్యావరణం, జలవనరులు తీవ్రంగా కాలుష్యమవుతున్నాయని విద్యార్థులు మార్పుకు దూతలుగా నిలవాలన్నారు.

హిందూపురం వైసీపీ కార్యాలయంపై టీడీపీ కార్యకర్తల దాడి..

విశాలాంధ్ర–హిందూపురం : హిందూపురం పట్టణంలోని వైసీపీ కార్యాలయంపై శనివారం టిడిపి కార్యకర్తలు దాడి చేసి, కార్యాలయం ఫర్నిచర్స్ ధ్వంసం చేశారని, పట్టణంలో 1వ పట్టణ పోలీస్ స్టేషన్లో డీఎస్పీకి, సిఐ రాజగోపాల్‌కు వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీ చరణ్, నియోజకవర్గ ముఖ్య నాయకులు గుడ్డంపల్లి వేణు రెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి మధుమతి రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డితో పాటు పార్టీ శ్రేణులు ఫిర్యాదు చేశారు. నిందితులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

జాబ్ మేళాలో ఉద్యోగాలకు 56 మంది ఎంపిక

విశాలాంధ్ర–పెనుకొండ: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఎంప్లాయి మెంట్ సిడాప్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సహకారంతో నియోజక వర్గంలో జాబ్ మేళా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో నిర్వహించారు. ఈ జాబ్ మేళాకి 10 కంపెనీ ప్రతినిధులు హాజరయ్యారు. సుమారు 95 మంది ఇంటర్వ్యూలకు హాజరుకాగా అందులో 56 మంది వివిధ కంపెనీలకు ఎంపికయ్యారు. ప్రిన్సిపల్ డా.జయప్ప ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ 3 నెలలకు ఒకసారి ప్రతి నియోజక వర్గంలోనూ జాబ్ మేళాలు నిర్వహిస్తున్నారని ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిరుద్యోగులను కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్య ఏసీ కోఆర్డినేటర్ డా.యశోద రాణి, నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్లేస్ మెంట్ అధికారి తేజ్ కుమార్ రెడ్డి, నైపుణ్యాభివృద్ధి కేంద్ర కోఆర్డినేటర్ గణేష్, మరియు సీడాప్, కళాశాల సిబ్బంది హాజరయ్యారు.

పరిసరాల శుభ్రతతో ఆరోగ్య జీవితం

విశాలాంధ్ర–కదిరి: పరిసరాల శుభ్రతతో ఆరోగ్యవంతమైన జీవితం సాధ్యమని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలలో స్వచ్ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడు తూ పరిసరాల శుభ్రంగా ఉంచుకోవాలని అప్పుడే ప్రతి మనిషి ఆరోగ్యవంతమైన జీవితం కలిగి ఎక్కువగా కాలం జీవించ వచ్చని తెలిపారు. వ్యక్తిగత, సమాజ పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కూటమి ప్రభుత్వం విద్య,వైద్యం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందని ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు.అనంతరం పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ శ్రీలక్ష్మి, మున్సిపల్ చైర్ పర్సన్ దిల్షా దునిసా, వైస్ చైర్మన్ రాజశేఖర ఆచారి,పర్వీన్ బాను, విద్యార్థులు పాల్గొన్నారు.

మంత్రి సత్యకుమార్ యాదవ్, ఇంచార్జ్ హరీష్ బాబుపై వైసీపీ దుష్ప్రచారం తగదు

విశాలాంధ్ర–ధర్మవరం: మంత్రి సత్యకుమార్ యాదవ్ , ధర్మవరం బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబుపై వైసీపీ నాయకులు చేసిన అసత్య, దారితప్పించిన, అనుచిత వ్యాఖ్యలను ధర్మవరం బీజేపీ నాయకులు స్థానిక ఎన్డీఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తీవ్రంగా ఖండించారు. బీజేపీ నాయకులు పోతుకుంట రాజు, రమేష్, బిల్లే శ్రీనివాసులు, పోతుల నాగేపల్లి లక్ష్మీనారాయణ, రాధమ్మ, నారప్ప, వరలక్ష్మి మాట్లాడుతూ, మంత్రి సత్యకుమార్ యాదవ్ గాని, హరీష్ బాబు గాని అవినీతి జీవితంలో చేయని నాయకులని వారిపై ఆరోపణలు చేస్తే దానికి ఆధారాలు చూపే దమ్ము వైసీపీ నాయకులకు ఉంటే నిరూపించాలని సవాల్ విసిరారు. నిరూపిస్తే వారే ప్రజల ముందు నిలబడి బేషరతుగా క్షమాపణ చెప్పి గుండు గీయించుకుంటామని, లేదంటే వైసీపీ చేసిన ఆరోపణలకు వారు ఎదుర్కొవాల్సిన పరిణామాలు తీవ్రమై ఉంటాయని హెచ్చరించారు. ఇక చందమూరి నారాయణరెడ్డి ఒక మగ్గంతో, రోజూ బతుకుదెరువు చూసుకునే స్థితి నుంచి అకస్మాత్తుగా కోట్లాది రూపాయల ఆస్తులు ఎలా వచ్చాయో? ధర్మవరం ప్రజలకు తెలియదనుకుంటున్నావా? నీవు కట్టిన పెద్ద భవంతి కబ్జా భూమి కాదా? మాస్టర్ ప్లాన్ రోడ్ల పేరుతో ప్రజలను బెదిరించి తక్కువ ధరల్లో భూములు దోచుకున్న నీ భూ దందాలు ప్రజలకు తెలియవా? బత్తలపల్లి ఆర్‌డిటి ఆస్పత్రి పరిసరాల్లో, పోతుకుంట ప్రాంతంలో జరిగిన అక్రమాలకు నీవే కేంద్రబిందువు అన్న సంగతి బయటకి రాకుండా చూసుకో అంటూ వారు గట్టి హెచ్చరిక జారీ చేశారు. కాబోయే సీఎం స్థాయి వ్యక్తి సత్య కుమార్ యాదవ్‌ను విమర్శించే స్థాయి మీదికాదన్నారు. మీకు దమ్ముంటే మంత్రి సత్య కుమార్ యాదవ్, హరీష్ బాబులు ఇక్కడే కాదు రాష్ట్రంలో ఎక్కడైనా సరే అవినీతి చేస్తున్నట్లు నిరూపించాలని సవాల్ విసిరారు. మంత్రి సత్యకుమార ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి సత్యకుమార్ యాదవ్, హరీష్ బాబులను వీడు వాడు అని సంబోధిస్తే ప్రజలే గుడ్డలూడదీసి కొట్టే స్థితి వస్తుందని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

నూతన ఎంపీడీవోగా రామకుమార్

విశాలాంధ్ర–తనకల్లు: మండల ప్రజా పరిషత్ నూతన ఎంపీడీవోగా రామకుమార్ శనివారం అధికారికంగా బాధ్యతలు స్వీకరిం చారు. ఇంతకు ముందు రొద్దం ఎంపీడీవోగా విధులు నిర్వహించిన ఆయన బదిలీపై తనకల్లు మండలానికి వచ్చారు. గ్రామీణ అభివృద్ధి, పంచాయతీల పురోగతి, శానిటేషన్, పథకాల అమలు వంటి అంశాల్లో మరింత బలోపేతంగా చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు.

ఇన్నోవా కారు బీభత్సం

ముగ్గురికి తీవ్ర గాయాలు - నాలుగు బైకులు ధ్వంసం

విశాలాంధ్ర–నంబులపులకుంట: మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో ఇన్నోవా కారు అదుపు తప్పి బీభత్సం సృష్టించింది. తూముకుంట సోలార్ ప్రాజెక్ట్‌కు చెందిన ప్రాజెక్ట్ మేనేజర్ పీ.చంద్రశేఖర్ నడుపుతున్న ఇన్నోవా అకస్మాత్తుగా నియంత్రణ కోల్పోయి రోడ్డు పక్కన ఉన్న దుకాణాలపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో టి.శంకర్, బి.మంజునాథ్, పి.శంకర్ అనే ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. అక్కడ పార్క్ చేసి ఉన్న నాలుగు ద్విచక్ర వాహనాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. సంఘటనతో స్థానికులు తీవ్ర దిగ్భ్రాం తికి గురయ్యారు. డ్రైవర్ మద్యం మత్తులో ఉండడంతోనే ప్రమాదం జరిగి ఉండొచ్చని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని చంద్రశేఖర్‌ను అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నారు. గాయపడిన వారిని మండల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అనంతరం మెరుగైన చికిత్స కోసం కదిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

పరీక్షా కేంద్రాల పరిశీలన...

విశాలాంధ్ర–అమడగూరు: ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ లాజర్, పెనుగొండ డివిజన్ ఉప విద్యాధికారి జాన్ రెడ్డప్ప శనివారం అమడగూరు మండలానికి ప్రత్యేకంగా చేరుకునీ జెడ్పీ హెచ్ఎస్ అమడగూరు, ఏపీ మోడల్ స్కూల్లో ఏర్పాటుచేయనున్న 2026 పదో తరగతి పరీక్ష కేంద్రాలను అధికారులు సందర్శించారు. ప్రతి కేంద్రంలో ఉన్న బల్లలు-కుర్చీలు, విద్యుత్ సదుపాయం, తాగునీటి వసతి, మరుగుదొడ్ల పరిశుభ్రత, ప్రాంగణంలో వెలుతురు, భద్రతా ఏర్పాట్లు సవివరంగా పరిశీలించారు. పరీక్షలకు సమగ్రంగా సిద్ధమై విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని ప్రోత్సహించారు. కార్యక్రమంలో ఎంఈఓ జిలాన్ భాష, జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం రమణారెడ్డి, ఏపీ మోడల్ స్కూల్ ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ బాబా ఫక్రుద్దీన్ పాల్గొన్నారు.

విద్యార్థుల ఆకలికేకలు అనే విశాలాంధ్ర కథనానికి స్పందన

విశాలాంధ్ర–గుడిబండ: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యత సరిగా లేదని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇచ్చిన ఫిర్యాదు ను శనివారం డిప్యూటీ తహశీల్దార్ రాంభూపాల్ రెడ్డి,డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు నాయక్ మండల విద్యాశాఖ అధికారి ప్రసాద్ రెడ్డిలు ఎస్ఎంసి కమిటీ సభ్యులతో కలిసి మధ్యాహ్న భోజనం ఏజెన్సీ నిర్వాహకులను విచారణ చేపట్టారు. ఎస్ఎంసి సభ్యుల అభిప్రాయం ప్రకారం నవంబర్1వ తేదీ నుండి కొత్త ఏజెన్సీని ఎన్నుకోవాలని నిర్ణయించారు. అయితే పాత ఏజెన్సీ నిర్వాహకుల అభ్యర్థన మేరకు ఈ 15 రోజులు భోజనం నాణ్యతను పరిశీలించి ఏజెన్సీ మార్పుపై పునరాలోచించుకోవచ్చని లేనియెడల కొత్త వారిని ఎస్ఎంసి కమిటీ ద్వారా ఎన్నుకొని విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన భోజనాన్ని అందించే ఏర్పాటు చేయాలనీ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అలాగే గుడిబండ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్‌లకు తెలియజేశారు. ఈ సమావేశంలో ఎస్ఎంసి కమిటీ సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అక్రమ లేవుట్లపై కఠిన చర్యలు తప్పవు

విశాలాంధ్ర–కదిరి : ప్రభుత్వ ఆదేశాలను అతిక్రమించి అనధికార లేవుట్లు వేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో పోలప్ప తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం కుమ్మర వాండ్లపల్లి, మొటుకుపల్లి, ముత్యాల చెరువు గ్రామపంచాయతీలో అనుమతులు లేకుండా అక్రమ లేఔట్లు వేస్తున్నారని కొందరి ఫిర్యాదు మేరకు పరిశీలించిన అనంతరం పునాది రాళ్ళను తొలగించారు.అనధికారంగా వేసిన వెంచర్లలో ప్రజలు వాటిని కొన్న అమ్మిన నేరమన్నారు.అక్రమ లేఔట్లను రిజిస్ట్రేషన్ కూడా చేయకూడదని రిజిస్ట్రేషన్ కార్యాలయానికి సమాచారం ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామ్మోహన్, సర్వేయర్, వీఆర్ఏలు పాల్గొన్నారు.

ఉచిత కంటి ఆపరేషన్లను సద్వినియోగం చేసుకోండి..

విశాలాంధ్ర–ధర్మవరం : పట్టణంలోని ఎస్బిఐ కాలనీలో గల మధు కంటి ఆసుపత్రి యందు ప్రతి నెలలో ఒకటవ మూడవ ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత కంటి సమస్యలు, ఉచిత ఆపరేషన్లు నిర్వహించబడునని శ్రీ చక్ర కంటి ఆసుపత్రి -అనంతపురం డిఎస్బి ఆప్తాల్ డాక్టర్ ఈశ్వర్ రావు సాకరే, రిటైర్డ్ అంధత్వ నివారణ అధికారి డాక్టర్ సంకారపు నరసింహులు తెలిపారు. షుగర్ కలవారికి ప్రత్యేక కంటి పరీక్షలు, అన్ని వయసులో కలవారికి సంపూర్ణ కంటి పరీక్షలు, నల్ల గుడ్డు వ్యాధుల చికిత్స, ఫెకో పద్ధతి ద్వారా శుక్లాం శాస్త్ర చికిత్స, పిల్లలకు ప్రత్యేక కంటి పరీక్షలు, కొయ్య ఖండా శాస్త్ర చికిత్సలు, రెటీనా లేజర్ ఇంజక్షన్లు, పొడిబారిన కళ్ళు చికిత్సకు పూర్తిగా వైద్య చికిత్సలు అందిస్తామన్నారు. అంతేకాకుండా ఆరోగ్యశ్రీ తో పాటు ఈ హెచ్ ఎస్ సౌకర్యం కూడా కలదని వారు తెలిపారు. కనుక ఇటువంటి అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

17 నుంచి అయ్యప్ప మాలధారులకు అన్నవితరణ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కేశవ నగర్ లో గల శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఈనెల 17వ తేదీ సోమవారం నుండి ప్రతిరోజు మధ్యాహ్నం 12:30 గంటల నుండి రెండు గంటల వరకు అన్న వితరణ కార్యక్రమాన్ని ఉచితంగా నిర్వహిస్తున్నట్లు గురుస్వామి విజయకుమార్, ఆలయ అధ్యక్షులు బండ్లపల్లి వెంకట జయప్రకాష్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ అయ్యప్ప మాల వేసుకున్న స్వాములందరికీ అన్న వితరణ నిర్వహిస్తామని తెలిపారు.

కార్తీక దీపోత్సవం..

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని చెలిమిరోడ్డు లోగల శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో ఈనెల 17వ తేదీ సోమవారం సాయంత్రం 5 గంటలకు భక్త ఆంజనేయస్వామి వారి సన్నిధిన కార్తీక దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ చెరిమి జీర్ణోధారణ సంఘం వారు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో అర్చకులు మోహనా స్వామి, చంద్రమౌళి స్వామి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తామని తెలిపారు. గణపతి పూజ గంగా పూజ శివ పూజ గంగాభవాని విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం సాయంత్రము 6 నుండి రాత్రి 8 వరకు కార్తీక దీపోత్సవ కార్యక్రమం కూడా నిర్వహిస్తామని తెలిపారు. భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర-గుంతకల్లు: పుస్తక పఠనం వల్లన విజ్ఞానం పెంపొందించుకోవచ్చని చిల్డ్రన్ స్పెషలిస్ట్ డాక్టర్ శ్రీనివాస్ గుప్తా, జడ్పిటిసి కదిరప్ప అన్నారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయం వారోత్సవాలు రెండువ రోజు పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పిటిసి కదిరప్ప, చిల్డ్రన్ స్పెషలిస్ట్ శ్రీనివాస్‌గుప్త, హాజరైనారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షతగా ప్రథమ శ్రేణి గ్రంథాలయ అధికారి కే.సుజాత వ్యవహరించారు. పుస్తక ప్రదర్శనను విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రంథాలయ పాఠకులు సందర్శించి గ్రంథాలయ ఉనికిని తెలుసుకోవడం జరిగింది. విద్యార్థులచే గ్రంథాలయ ప్రతిజ్ఞ చెప్పడం జరిగింది.అనంతరం చిల్డ్రన్ స్పెషలిస్ట్ డాక్టర్ శ్రీనివాస్ గుప్తా, జడ్పిటిసి కదిరప్ప మాట్లాడుతూ పుస్తక స్థానంలో సెల్ఫోన్ హస్తభూషణం అయింది. పుస్తకాలు పఠనం వలన జ్ఞానం పెరుగుతుందినీ అన్నారు .పుస్తకాలు చదవడం వలన గొప్ప గొప్ప వారి జీవిత చరిత్రలు తెలుసుకోవచ్చునీ అన్నారు .పదిమందిలో ఆకర్షించేలా మాట్లాడిన నైపుణ్యం పెరుగుతుంది. అలాగే ఒంటరిగా ఉన్నప్పుడు పుస్తకం నేస్తంగా ఉంటుందినీ అన్నారు .విజ్ఞానం పెంపొందించుకోవడం పుస్తకం కన్నా మంచి సహవాసం ఉండదని తెలిపారు. ప్రభుత్వం గ్రంథాలయమును ప్రతి ఒక్కరు విజ్ఞానాన్ని పెంపొందించు కోవడం కొరకు ఉచితంగా ఏర్పాటు చేసింది కనుక విద్యార్థులు చదువుతోపాటు, గ్రంథాలయంలో ఉండే వివిధ దినపత్రికలు మరియు గ్రంథాలయములో ఉండే పుస్తకములు దేశ నాయకులు జీవిత చరిత్రలు చదివి చైతన్యవంతులు కావాలని అన్నారు. సెలవు రోజుల్లో గ్రంథాలయమునకు వెళ్లి విజ్ఞానాన్ని పెంపొందించు కోవాలని తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ పాఠశాల విద్యార్థినిలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. అనంతరం జడ్పిటిసి కదిరప్పను డాక్టర్ శ్రీనివాస్ గుప్తా ని సత్కరించి మెమోంట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రికార్డ్ ఆదిలక్ష్మి, హేమలత లైబ్రరీయన్ ఔట్ సోర్సింగ్, వివిధ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు .

చిన్న పిల్లల్లో నియోనియా పట్ల అప్రమత్తంగా ఉండాలి

డీఎం.హె.ఓ. ఈ బి దేవి

విశాలాంధ్ర-అనంతపురం : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డాక్టర్ ఈబీ దేవి డీఎంహెచ్ఓ ఆధ్వర్యంలో" శనివారం ప్రపంచ నిమోనియా దినోత్సవం గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఈబి దేవి మాట్లాడుతూ... నిమోనియా వ్యాధి రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా ప్రపంచ నిమోనియా నివారణ, అవగాహన కార్యక్రమాన్ని 12, నవంబర్,2025, నుంచి 2, ఫిబ్రవరి, 2026, కొరకు నిర్వహిస్తామన్నారు. క్షేత్రస్థాయిలో ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పిలు ఇంటింటా సర్వే జరిపి చిన్నపిల్లల యందు నిమోనియా లక్షణాలను గుర్తించి వారికి తగు చికిత్సలు అందించాలని పేర్కొన్నారు. నిమోనియా వల్ల ఊపిరి తిత్తులలో కలుగు అనర్థాలను ముఖ్యంగా చిన్న పిల్లలలో మరి ప్రమాద కరంగా ఉంటుందన్నారు. చిన్న పిల్లలలో వ్యాధి లక్షణాలు ను గుర్తించిన వెంటనే దగ్గరిలోని పి ఎచ్ సి లేదా అర్బన్ హెల్త్ సెంటర్స్ డాక్టర్స్ ను కాని సంప్రదించాలని తెలిపారు.

క్షేత్రస్థాయిలో వైద్య అధికారులు మరియు సూపర్వైజర్లు, పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసరెడ్డి, డిపిఎంఓ, గిరిజ మనోహర్ ఏవో, డెమో నాగరాజు, హెచ్ఇఇఒ, త్యాగరాజు, డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్, కిషోర్ కుమార్, ఎన్‌హెచ్ ఎం.డిఎస్‌వి రాజు, వ్యాక్సిన్ స్టోర్ మేనేజర్‌లు, పాల్గొన్నారు.

విశేష అలంకరణతో అయ్యప్పస్వామి పూజ...

విశాలాంధ్ర-తాడిపత్రి : పట్టణంలోని శాస్త్రి నగర్‌కు చెందిన చింతలయ్యగారి నడిపి రంగయ్యస్వామి 18వ పడి సందర్భంగా శ్రీగణపతి, సుబ్రమణ్యేశ్వర, అయ్యప్ప స్వాముల పడిపూజను విశేష అలంకరణతో పూజ చేశారు. ఈ సందర్భంగా పురోహితుడు, గురుస్వాములు విఘ్నేశ్వరునికి, సుబ్రమణ్య, అయ్యప్ప స్వాములకు అభిషేకాలు నిర్వహించి పుష్పలంకరణ, మంగళ హారతి ఇచ్చి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అయ్యప్ప స్వాములు అయ్యప్ప స్వామి పాటలు పాడుతూ ఉంటే వీక్షించడానికి వచ్చిన ప్రజలకు, భక్తులకు శబరిమలను వీక్షించినట్లే అనుభూతిని కలిగిస్తూ అయ్యప్ప స్వాములు తమ భక్తిని చాటుకున్నారు. అలాగే అయ్యప్పస్వామి దీక్షా పరులకు, శివస్వామి దీక్షాపరులకు, భవాని అమ్మ మాలాధారులకు, దాదాపు ఏడు వందల మంది దీక్షా పరులకు వస్త్రాలను అందించి తమ భక్తిని చాటుకున్నారు. అనంతరం అందరికీ అన్నప్రసాదాన్ని అందించారు. ఈ అయ్యప్ప, శివ, భవాని, ఆంజనేయ, గోవింద మాలధారులు పాల్గొన్నారు.

పుస్తక ప్రదర్శన ఏర్పాటు

విశాలాంధ్ర-ఉరవకొండ: 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఉరవకొండ శాఖ గ్రంథాలయం నందు శనివారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. గ్రంథాలయ శాఖ అధికారి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ పుస్తక ము ఒక మంచి నేస్తమని.. పుస్తకాలను చదివే అలవాటు చిన్నప్పటి నుంచే అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి పాఠశాల హెచ్‌ఎం శ్యామ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అందరం కలిస్తేనే స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర

విశాలాంధ్ర-ఉరవకొండ: స్వర్ణాంధ్ర స్వచ్ఛ, ఆంధ్ర కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్ తెలిపారు. శనివారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి టవర్ క్లాక్ వరకు ప్లాస్టిక్ నియంత్రణ అవగాహన ర్యాలీని నిర్వహించారు.ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించాల్సిన వస్తువులపై ప్రజలకు అవగాహన కల్పించారు. శుభ్రతపై ప్రతి ఒక్కరిలోనూ మార్పు రావాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది వార్డు సభ్యులు పాల్గొన్నారు.

జీతాలు పెంచి ఆదుకోండి ..

విశాలాంధ్ర-ఉరవకొండ: గ్రామ పంచాయతీలో కాంట్రాక్టు పద్ధతిలో 25 సంవత్సరాలుగా పని చేస్తున్న కార్మికులకు జీతాలు పెంచి ఆదుకోవాలని కార్మికులు కోరారు. శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మీనుగ లలిత, గ్రామ కార్యదర్శి గౌస్ సాహెబ్‌ను గ్రామ పంచాయతీలో ఆయా విభాగాల్లో పని చేస్తున్న కార్మికులు అందరూ కలిసి తమ బాధలను వెలి పుచ్చుకున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా గ్రామ పంచాయతీలో పని చేస్తున్న కార్మికులకు అరకొరగా జీతాలు ఇస్తుడడంతో కుటుంబ పోషణ బరువైందని వాపోయారు. జీతాలు తక్కువగా ఉండడంతో పిల్లలను చదివించుకోలేక పోతున్నట్లు చెప్పారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు జీతాలు పెంచాలని కోరారు. గ్రామ పంచాయతీ కార్మికులు ఎళ్ళ తరబడి ప్రజలకు అనేక సేవలను చేస్తున్నట్లు చెప్పారు. బానిసలుగానే అధికారులు పని చేయించుకొంటున్నారని కనీస వేతనం కార్మికులు ఇవ్వాలన్నారు

వ్యక్తిగత పరిశుభ్రతతో ఆరోగ్యం ..

విశాలాంధ్ర-ఉరవకొండ : ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటించినప్పుడు మంచి ఆరోగ్యం కలిగి ఉంటామని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.ఆదినారాయణ అన్నారు. శనివారం కళాశాలలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ హాజరై విద్యార్థులు అధ్యాపకులతో కలిసి మైదానంలో పిచ్చి మొక్కలు తొలగించే కార్యక్రమం నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మంచి అలవాట్లతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థులు. అధ్యాపకుల చేత స్వచ్ఛ-ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్.బి.వెంకటరాముడు, ఎం.పరమేష్ అధ్యాపకులు డాక్టర్ జె.కృష్ణవేణి, డాక్టర్ కే.ఎంరాజేష్, నారాయణస్వామి, ఎం.సుధాకర్, డాక్టర్ రమేష్ బాబు, సుజాత, సిరాజ్ అలీ ఖాన్ పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవారి పల్లకి ఉత్సవం

విశాలాంధ్ర-ఉరవకొండ: మండలంలోని పెన్నాహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీవారి పల్లకి ఉత్సవం కార్యక్రమం శనివారం సాయంత్రం వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత నరసింహ స్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభయమానంగా తీర్చిదిద్దిన పల్లకిలో కొలువ దీర్చి ఆలయం చుట్టూ ప్రదక్షణ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఇన్‌చార్జి కార్య నిర్వాహణాధికారి తిరుమలరెడ్డి, అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంఈఓ మల్లికార్జున

విశాలాంధ్ర-బొమ్మనహాల్: మండలంలోని గోవిందవాడ, తారకపురం గ్రామాల్లోనీ ప్రాథమిక పాఠశాలలను ఎంఈవో-2 మల్లికార్జున శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలోని పలు దస్త్రాలను పరిశీలించి ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. పాఠశాల పారిశుధ్య అంశాలపై ఆరా తీశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు.

నేడు శ్రీ కనకదాసు జయంతి మహోత్సవ వేడుకలు

ముఖ్య అతిథులుగా మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే హాజరు

విశాలాంధ్ర-హిందూపురం : హిందూపురంలో ఆదివారం భక్త కనకదాసు 538 వ జయంతి మహోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు కురుబ సంఘం నాయకులు పేర్కొన్నారు. కురుబ కులస్థుల ఆరాధ్యదైవం, గొప్ప మానవతావాది, ఆధ్యాత్మిక వేత్త తన భక్త ప్రపత్తులతో శ్రీ కృష్ణుని అనుగ్రహాన్ని పొంది లోకానికి భక్తిని చాటిన మహా భక్తుడు శ్రీ కనదాసు యని, తన గాన మాదుర్యంతో భగవంతుని సేవలో తరించి తన రచనలతో సమాజాన్ని మేల్కొల్పిన యుగపురుషుడు, తిరుపతి వెంకటేశ్వరస్వామి సేవలో పునీతుడై భక్త కనకదాసుగా చరిత్రకెక్కిన ఆరాధ్యదైవంగా నిలచిన భక్త కనకదాసు జయంతి వేడుకలు మరియు కలశాల కార్యక్రమము పాండురంగ నగర్, హిందూపురం టౌన్ నందు పెద్ద ఎత్తున జరుగునని తెలిపారు. పాండురంగ నగర్ లో 5 వ క్రాస్ నందు గల కనకదాసు కళ్యాణ మంటపము నుండి ఆర్.టి.సి. బస్టాండ్ దగ్గర వుండు కనకదాసు విగ్రహము వరకు శ్రీ కనకదాసు చిత్రపటాలతో కేరళ కళాకారుల బృందాలతో ఉరేగింపు (ర్యాలీ) కార్యక్రమం జరుగునని, యావన్మంది కురుబ కుల భాందవులందరూ ఈ కార్యక్రమమునకు విచ్చేసి జయప్రదం చేయవలసినదిగా కమిటీ సభ్యులు కోరారు. జయంతి వేడుకలకు ముఖ్య అతిథులుగా మంత్రి సవితమ్మ, ఎంపీ బికె పార్థ సారథి, హిందూపురం ఎమ్మెల్యే లెజెండ్ నందమూరి బాలకృష్ణ తదితర కురుబ సంఘం నాయకులు హాజవుతున్నట్లు నిర్వాహక కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

17 నుంచి ఆధార్ క్యాంపులు ...

విశాలాంధ్ర- శెట్టూరు: 17 తారీకు నుంచి 26 వరకు మండలంలో ఐదుకల్, చిన్నంపల్లి, లక్ష్మంపల్లి, పాఠశాలలో విద్యార్థుల కు ఆధార్ కార్డు అప్డేట్ కోసం బయోమెట్రిక్, నేమ్ చేంజ్ డేట్ అఫ్ బర్త్ మార్పులు చేర్పులు కొరకు ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేశామని డిప్యూటీ ఎంపీడీవో రఘురామారావు తెలిపారు. ఆధార్ తప్పుగా ఉన్న విద్యార్థులందరూ సరిచేసు కోవాలని, వారం రోజులు ఆధార్ క్యాంపు వివిధ పాఠశాలల్లో ఏర్పాటు చేస్తున్నా మని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా చూపించాలి

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండల యూటిఎఫ్ టైమ్ జిల్లా అధ్యక్షులు గోవిందరాజ్ సహకారంతో కన్నడ పాఠశాలకు సంబంధించిన జిఎస్‌టి మరియు స్కూల్ అసిస్టెంట్ పోస్టుల ఫిజికల్ సైన్స్ మరియు మ్యాథ్స్ పోస్టును వచ్చే డీఎస్సీ చూపించాలని అనే విషయాల గురించి గౌరవనీయులైన జిల్లా విద్యాశాఖాధికారి ప్రసాద్ బాబుకు వినతిపత్రం ఇచ్చారు. అనంతపురం జిల్లా సైన్స్ సెంటర్‌లో జరుగుతున్న క్యాడర్ స్ట్రెంగ్త్ పనిలో కన్నడ పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బి.ఈరలప్ప, డిస్ట్రిక్ కౌన్సిల్ మెంబెర్ అయ్యన్న, ధనుంజయ, డిఎస్సీ అభ్యర్థి కృష్ణ నాయక్ పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర

విశాలాంధ్ర-యల్లనూరు : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఎస్ఐ రామాంజనేయరెడ్డి ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ ఆవరణలోని చెత్తా, చెదారాన్ని తొలగించి శుభ్రపరిచారు. కార్యక్రమంలో ఎస్సైతో పాటు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

బాలికలు బాగా చదువుకోవాలి

విశాలాంధ్ర-గుంతకల్లు : బాలికలు బాగా చదువుకొని మంచి ఉద్యోగాలు తెచ్చుకోవాలని గుంతకల్ రూరల్ మహిళ ఎస్సై గాయత్రి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక కస్తూరిబాయి బాలికల హాస్టల్లో బాలల దినోత్సవం సందర్భంగా ఐద్వా మహిళా సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. గుంతకల్ రూరల్ మహిళ ఎస్సై గాయత్రి శంకరనందగిరి డిగ్రీ కాలేజ్ ఉపాధ్యాయురాలు శశికళ మాట్లాడుతూ బాలికలకు గుడ్ టచ్-బ్యాడ్ టచ్ అనే అంశంపై అవగాహన కల్పించారు. చెడు ప్రవర్తనతో ఎవరైనా మన దగ్గరికి వచ్చిన లేదా మనల్ని వేధించిన వెంటనే మన టీచర్లకు తల్లిదండ్రులకు తెలియజేయాలని అన్నారు. అత్యవసరమైతే డైల్ 100 ఫోన్ చేయాలని అన్నారు. మొబైల్ ఫోన్లను ఎక్కువసేపు ఉపయోగించ కూడదన్నారు. కార్యక్రమంలో ఐద్వా పట్టణ మహిళా సంఘంఅధ్యక్షురాలు జ్యోతి, కార్యదర్శి రంగమ్మ, కమిటీ సభ్యులు సుగుణ, హాస్టల్ వార్డెన్ మైముదా బేగం, టీచర్స్ మరియు హాస్టల్లో ఉన్న బాలికలు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

విశాలాంధ్ర-యాడికి : మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం ఆవరణంలో ఉన్న గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శనివారం గ్రంథాలయ అధికారి మధుసూదన పుస్తకం ప్రదర్శన ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముఖ్యఅతిధిదులుగా పోస్ట్మాస్టర్ రామాంజనేయులు హాజరై మాట్లాడుతూ పుస్తకం విశిష్టతను, రోజు ఏదో ఒక పుస్తకం చదవడం వల్ల వచ్చే ఉపయోగాలు విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయధి కారి ఎం మధుసూదన్, గ్రంథాలయ పాఠకులు వినయ్ కుమార్, చాంద్ భాషా, నాయుడు, విరుపాక్షి పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి...

జనసేన నాయకులు

విశాలాంధ్ర-చిలమత్తూరు: హిందూపురం నియోజకవర్గం పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చిలమత్తూరు మండలం కోడికొండ హిల్స్‌లో అధికారులు మరియు కూటమి నాయకులతో సమీక్ష సమావేశం ఏర్పాటుచేసిన సందర్భంగా చిలమత్తూరు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే బాలకృష్ణ మర్యాదపూర్వకముగా కలిసి పూలమాల శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచా యతీలో చెత్త కేంద్రం ఏర్పాటు కొరకు స్థలాన్ని మంజూరు చేయాలని, సబ్ రిజిస్టర్ కార్యాలయం సొంత భవనం లేక ఇబ్బంది పడుతున్నారు సబ్ రిజిస్టర్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని, ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న సిబ్బంది కొరతను పరిష్కరించాలని, పెండింగ్ లో ఉన్న పోస్టులను భర్తీ చేసి ప్రజలకు మరిన్ని సేవలు అందేలా చూడాలని అలాగే ముఖ్యంగా ప్రస్తుతం ఉన్న ముఖ్య శాఖల అధికారులు ఇన్చార్జులు కావడంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు, కావున తమరు దయవుంచి రెగ్యులర్ అధికారులను చిలమత్తూరు మండలానికి నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని జన సేన నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఏవి రమణ, మండల అధ్యక్షులు చిన్న ప్రవీణ్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అగ్గి శ్రీనివాసులు, మండల నాయకులు లక్ష్మణమూర్తి, ఆంజనేయులు, వెంకటాద్రి, జగదీష్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బాలయ్యకు ఘన స్వాగతం

విశాలాంధ్ర-చిలమత్తూరు : హిందూపురం నియోజకవర్గ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ బెంగళూరు ఎయిర్‌పోర్ట్ నుండి మండలానికి విచ్చేస్తుండగా జాతీయ రహదారి బాగేపల్లి టోల్గేట్ వద్ద చిలమత్తూరు మండల టీడీపీ నాయకుడు నాగరాజు యాదవ్, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీదేవి, టిడిపి జిల్లా అధ్యక్షుడు కొల్లకుంట అంజినప్ప, ఆయనకు గజమాలతో సత్కరించి సన్మానిస్తూ ఘన స్వాగతం పలికారు, దీంతో టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు జై బాలయ్య నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో పందిపర్తి గంగాధర్, బలిజపల్లి అశ్వతప్ప, నాగార్జున, వెంకటేష్ పాల్గొన్నారు.

పుస్తక పఠనంపై అవగాహన పెంచుకోండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: పుస్తక పఠనంపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని. గ్రంథాలయ అధికారి ఎంసి రమేష్ నాయక్, తెలిపారు. 58వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రెండవ రోజు శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన పుస్తక పఠనం ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు గ్రంథాలయాన్ని ఉపయోగించుకొని పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను చదివి ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎంపీడీవో మహమ్మద్, పాఠకులు మహేష్, రాఘవేంద్ర పాల్గొన్నారు.

కోన రంగనాథ స్వామి కళ్యాణానికి తరలిరండి

విశాలాంధ్ర-తాడిపత్రి: మండలంలోని ఆలూరు గ్రామ పంచాయతీ పరిధిలో వెలసిన ఆలూరు కోన రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవానికి తరలిరండని ఆలయ ఈవో రామాంజనేయులు కమిటీ సభ్యులు శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. 16వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుండి ఆలూరు కోన శ్రీరంగనాథ స్వామి దివ్య క్షేత్రము నందు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ శేష తల్ప రంగనాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. కావున భగవద్భక్తులందరూ విచ్చేసి రంగనాథ స్వామి కళ్యాణం వీక్షించి స్వామి కటాక్షాలు పొందాలని కోరారు.

స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ...

విశాలాంధ్ర-విడపనకల్లు : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఆధ్వర్యంలో మండలంలోని అన్ని పాఠశాలల్లో మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర నెలవారీ శుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు పరిశుభ్రత ప్రమాణ ప్రతిజ్ఞ చేసి, తరగతి గదులు, పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. ప్లాస్టిక్-ఫ్రీ క్యాంపస్ ప్రయోజనం, చెత్త వేరు-వేరు చేసే ప్రదర్శన, పచ్చదనం కార్యక్రమాల మీద ఉపాధ్యాయులు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఉత్తమంగా నిర్వహించిన పాఠశాలకు పరిశుభ్ర పాఠశాల పురస్కారం రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని, సాసా యాప్ ద్వారా కార్యక్రమం ఫోటోలను అప్‌లోడ్ చేయడం జరిగిందనీ అధికారులు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది, హెల్త్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేని విమర్శించడం తగదు

విశాలాంధ్ర-కొత్తచెరువు: పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే డి శ్రీధర్ రెడ్డి, పై అనుచిత వ్యాఖ్యలు చేయడం జనసేన పార్టీ నాయకుడు అబ్దుల్లాకి తగదని. మండల వైసీపీ కన్వీనర్ శ్యాంసుందర్ రెడ్డి, తెలిపారు. ఆయన ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. సత్యసాయి జిల్లా. గ్రీన్‌ఫీల్డ్ హైవే .ముదిగుబ్బ నుండి కోడూరు.వరకు హైవే రోడ్డు మంజూరు అలాగే నియోజకవర్గ వ్యాప్తంగా 35 వేల ఇళ్ళని ఇచ్చిన ఘనత ఆయనకు దక్కిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలయిస్తున్న ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదన్నారు. ఇలాంటి చౌకబారు మాటలు మాట్లాడటం మానుకోవాలని కోరారు. పాదయాత్ర వాల్మీకి శంకర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు రామాంజనేయులు, ఎంపీటీసీ రఫీ, వైసిపి నాయకులు హనుమంత్ రెడ్డి, ఎల్లప్ప, విజయ్, అశోకు, మారుతి, శ్రీనివాసులు, పాల్గొన్నారు.

సమాజ పరిశుభ్రతపై అవగాహన

విశాలాంధ్ర-పెనుకొండ: పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 మంగాపురంలో ప్రత్యేక శిబిరం 5వ రోజున ప్రోగ్రాం అధికారి డా. జయప్ప ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర ప్రోగ్రాం ప్రకారం వ్యక్తిగత పరిశుభ్రత సమాజ పరిశుభ్రత అను థీమ్ ఆధారంగా సమావేశంను ఏర్పాటు చేశారు. పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించవచ్చని తెలిపారు. యువత సామాజిక బాధ్యతతో దేశాభివృద్ధిలో పాల్గొనాలని కోరారు

అయ్యప్ప భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర-రాప్తాడు: మండలంలోని మరూరు గ్రామంలో మాలధారణ చేసిన అయ్యప్ప భక్తులకు మరూరు సొసైటీ అధ్యక్షుడు గోనుగుంట్ల గోపాల్, మాజీ ఎంపీటీసీ లక్ష్మీదేవిలు మరూరు చిన్న కదరయ్య దేవాలయంలో అన్నదానం చేశారు. భక్తులు అయ్యప్పస్వామివారికి ఉదయాష్టమ సంధ్యలలో పూజలు చేస్తూ ఏకభుక్తం తింటూ 41 రోజుల పాటు దీక్ష కొనసాగిస్తారని తెలిపారు. కఠిన నియమాల్లో భిక్షకు అధిక ప్రాధాన్యత ఉందన్నారు.

కిటకిటలాడిన దేవస్థానం

విశాలాంధ్ర-గుంతకల్లు: కసాపురం గ్రామంలో లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం కార్తీకమాసం చివరి శనివారం సందర్భంగా వందలాది భక్తులతో కిటకిటలాడింది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్త తలారి తేజ మాట్లాడుతూ ఆర్యవైశ్య మహిళా భజన బృందం చేత ఉసిరి చెట్టు కింద పూజతో పాటు పారాయణం చేశారని అన్నారు. అలాగే రాప్తాడు మండలం బండమీద పల్లి వారి భజన కీర్తనలు భక్తితో పాడుతూ శ్రీ లక్ష్మీనారాయణ స్వామినీ దర్శించుకున్నారు. నిత్య అన్నదానంలో వందలాది మంది భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారునీ అన్నారు. అనంతరం ఆలయ ధర్మకర్త తలారి తేజ లావణ్య దంపతులకు బండమీద పల్లి వారు సన్మానం చేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది, బండమీదపల్లి వాసులు ముత్యాలప్ప, కదిరప్ప, వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయి సుమంత్‌రెడ్డి ఆధ్వర్యంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు శనివారం యూనివర్సల్ ఇమేజెన్ ప్రోగ్రామ్ కు వచ్చిన గర్భవతులకు బాలింతలకు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పై చిన్న వేపమాను కాలనీ, లాలెప్ప కాలనీ ప్రజలకు అవగాహన కల్పించారు. శ్రీనివాసులు మాట్లాడుతూ గర్భవతులకు బాలింతలకు టీకాల ఆవశ్యకత గురించి వివరించారు అనంతరం అంగన్వాడి స్కూల్ మధ్యాహ్న భోజనం పరిశీలించి అక్కడికి వచ్చిన పిల్లల తల్లిదండ్రులను భోజనం పౌష్టిత ఆహారం పిల్లలకు అంగన్వాడి స్కూల్ లో భోజనము తినిపించాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ స్వర్ణలత ఎంఎల్ హెచ్పి శ్వేతా మాధురి ఆశా కార్యకర్తలు వరలక్ష్మి సుజాత మహబూబ్ బి పాల్గొన్నారు.

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-డి.హీరేహాళ్ : మండల కేంద్రంలో 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు పుస్తకం ఒక మంచి నేస్తం అని పుస్తకాలను చదివే అలవాటు చిన్నప్పటి నుంచే అలవర్చుకోవాలని, అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానమనే జ్యోతిని మనలో వెలిగించి ముందుకు నడిపే సాధనమే పుస్తకమని ప్రభుత్వ ఉన్నత పాఠశాల స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు గ్రంథాలయ అధికారిని ఉష రాణి తెలిపారు పుస్తక ప్రదర్శన లో స్వాతంత్ర్య సమరయోధులకు సంబంధించిన పుస్తకాలు, విజ్ఞానానికి వినోదానికి సంబంధించిన పుస్తకాలు, ఆధ్యాత్మిక పుస్తకాలు, కవితలు-కథల పుస్తకాలు, ప్రదర్శించారు. గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

వైభవంగా అంజన్న పూల రథోత్సవం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : ప్రసిద్ధి చెందిన నేమకల్లు ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం కార్తీక దీపోత్సవం, పూల రతోత్సవం నిర్వహించారు. స్వామి మూలవిరాటును పట్టువస్త్రాలు, పుష్పాలతో అలంకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు అనిల్కుమార్‌స్వామిఆధ్వర్యంలో కుంకుమార్చన, పంచామృతాభిషేకం, ఆకుపూజ, విశేష తులసీమాల అలంకరణ, అర్చనలు, అభిషేకాలు చేశారు. దాత కరెంటు వన్నప్ప, భాగ్యమ్మ, అల్లుడు హరీష్, కూతురు భారతి, సహకారంతో భక్తులకు అన్నదానం నిర్వహించారు. రాత్రి 9 గంటలకు పూలరథోత్సవం లాగారు. ఆలయ ధర్మకర్త శ్రీనాథ్, పాల్గొన్నారు.

చదువుతోనే సమాజంలో గౌరవం

విశాలాంధ్ర-తాడిపత్రి: చదువుతోనే సమాజంలో గౌరవం ఉంటుందని గ్రంథాలయాధికారి బి.రవికుమార్ నాయుడు విద్యార్థులకు సూచించారు. శనివారం తాడిపత్రి జూనియర్ కళాశాల వద్ద ఉన్న గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి బి.రవికుమార్ నాయుడు ఆధ్వర్యంలో రెండవ రోజు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. గ్రంథాలయాధికారి బి.రవికుమార్ నాయుడు మాట్లాడుతూ చినిగిన చొక్కా అయినా తొడుక్కో, ఒక మంచి పుస్తకం కొనుక్కో అని, ఒక మంచి మాటతో పుస్తకం విలువను, పుస్తకం ఆవశ్యకతను గురించి తెలిపారు. సమరయోధులు, పుస్తకాలు, విజ్ఞానానికి వినోదం పుస్తకాలు, ఆధ్యాత్మిక పుస్తకాలు, కవితలు, కథల పుస్తకాలు, ప్రదర్శించారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

విశాలాంధ్ర-బొమ్మనహాల్: ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని బొమ్మనహాల్ ఎంపీడీవో విజయభాస్కర్ అన్నారు. శనివారం మండలంలోని శ్రీధరగట్ట, ఉప్పర హాల్, గ్రామాల్లో స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. ఉప్పర హాల్ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన కంపోర్ట్ ఫిట్ గ్రౌండ్ చేసి గ్రామంలో నిర్మించిన పశువుల తొట్టెను పరిశీలించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు గురుమూర్తి, నాగభూషణ పాల్గొన్నారు.

నూతన కమిటీ హాల్ ప్రారంభం

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని గుత్తి రోడ్డులో ఉన్న జెసి దివాకర్ రెడ్డి జూనియర్ కాలేజ్ ప్రక్కన నిర్మించిన నాయి బ్రాహ్మణ నూతన కమిటీ హాల్ శనివారం ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా వైసిపి స్టేట్ కౌన్సిల్ సభ్యులు బొంబాయి రమేష్ నాయుడు, వైసీపీ మండల సీనియర్ నాయకులు బాల రమేష్ బాబు, ఉప సర్పంచ్ కాసా చంద్రమోహన్, ,వైసీపీ మండల కన్వీనర్ సంజీవ రాయుడు హాజరై వారి చేతుల మీదుగా రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు కోన ఉప్పలపాడు రామేశ్వరుడు పాల్గొన్నారు.